సాక్షి ప్రకాశం

శనివారం । 23 । మార్చి । 2024



బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవం

వెలుగొండ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరుగుతాయి. 24వ తేదీన శ్రీవారి కళ్యాణం నిర్వహిస్తారు.

- IIలో..



అర్హుల చెంతకు పథకాలు

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అర్హుల చెంతకే ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు.

- IIలో..

గరిష్టం/కనిష్టం
35/26

వాతావరణం

ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. చల్లని గాలులు వీస్తాయి. పొగమంచు కురుస్తుంది.

రంజాన్ వేళలు

శనివారం - ఇఫ్తార్ : సా॥ 6.25

ఆదివారం - సహరీ : ఉ॥ 4.52



న్యూస్‌రీల్

కస్తూరిబాలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కొనకనమిట్ల: మండలంలోని గొట్లగట్టు కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ఆరో తరగతి, ఎనిమిదో తరగతి, ఇంటర్ ఫస్ట్ ఇయర్ (ఎంపీసీ)లో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ రాఘవ సురేఖ ఒక ప్రకటనలో తెలిపారు. ఆరో తరగతిలో 40, ఇంటర్ ఫస్ట్ ఇయర్ (ఎంపీసీ)లో 40 మందికి సీట్లు ఉన్నాయన్నారు. ఏప్రిల్ 11వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సురేఖ చెప్పారు. అనాథలు, బడిబయట పిల్లలు, డ్రాపౌట్స్, పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బీపీఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సురేఖ సూచించారు. వివరాలకు 85007 23716 నంబరును సంప్రదించాలన్నారు.

అది ఫేక్ వార్త


- ఆర్టీసీ డీఎం నరసింహులు



బస్‌షెల్టర్‌గా చూపిన ప్రైవేటు వ్యక్తికి చెందిన గృహం

తర్లుపాడు: తర్లుపాడు మండలంలోని మీర్జపేటలో ఆర్టీసీ బస్టాప్ లేకపోయినా ఈనాడులో మీర్జపేట బస్టాండులో 'ముఖ్యమంత్రి ఫొటోతో ఉన్న బ్యానర్' పేరుతో శుక్రవారం ఇచ్చిన వార్త అవాస్తవమని డిపో మేనేజర్ ఏఎస్ నరసింహులు శుక్రవారం తెలిపారు. మీర్జపేటలో బస్టాప్ రోడ్డుపైనే ఉందనీ, తమ సంస్థకు సంబంధించి బస్‌షెల్టర్ లేదన్నారు. ఒక ఇంటి బయట పశువులపాకకు తగిలించిన ఫ్లెక్సీని బస్‌షెల్టర్‌గా చూపించి ప్రచురించారని తెలిపారు. తాము ఆ ఇంటి యజమాని వద్దకు వెళ్లి అడుగగా ఇది తమ స్వంత గృహమని తెలిపారన్నారు. ఫ్లెక్సీని వారు తిప్పికట్టారని చెప్పారు.

ముగిసిన శిక్షణ తరగతులు



శిక్షణ పూర్తిచేసుకున్న అధ్యాపకులతో ప్రిన్సిపాల్ డాక్టర్ డి.కళ్యాణి

ఒంగోలు: స్థానిక డీఎస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో ఐదు రోజుల శిక్షణ తరగతులు శుక్రవారం ముగిశాయి. ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు చెందిన 41 మంది కామర్స్ అధ్యాపకులకు శిక్షణ కార్యక్రమం ఈనెల 18న ప్రారంభమైంది. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.కళ్యాణి మాట్లాడుతూ శిక్షణను సద్వినియోగం చేసుకుని విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపునకు కృషిచేయాలన్నారు. దీనివల్ల ఉద్యోగ అవకాశాలు కూడా విద్యార్థులకు పెరుగుతాయన్నారు. నోడల్ రిసోర్సెస్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.మంజుల తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

నామినేషన్ల ఏర్పాట్లపై ట్రయల్‌రన్



ఏర్పాట్లను పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ రాహుల్‌మీనా

మార్కాపురం రూరల్: వచ్చేనెల 18 నుంచి జరిగే నామినేషన్ల ఏర్పాట్లపై మార్కాపురం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సబ్‌కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాహుల్‌మీనా ట్రయల్‌రన్ శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. వచ్చేనెల 18న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలను నోటిఫికేషన్ విడుదల కానుంది. వచ్చేనెల 25 వరకూ నామినేషన్లను స్వీకరిస్తారు. దీనితో సబ్‌కలెక్టర్ కార్యాలయ ఆవరణ, ఆఫీసు కార్యాలయ ప్రాంగణం, బయట చేయాల్సిన ఏర్పాట్లపై ఆయన రెవెన్యూ అధికారులతో చర్చించారు. నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేకంగా బారికేడ్లు ఏర్పాటు చేయడం, దీనితోపాటు బందోబస్తు చర్యలు, ప్రత్యేక అధికారుల నియామకం తదితర అంశాలపై ఆయన రెవెన్యూ అధికారులతో చర్చించారు. ఆయన వెంట తహశీల్దార్ రవికుమార్, సబ్‌కలెక్టర్ ఆఫీసు ఏఓ చంద్రశేఖర్, సిబ్బంది ఉన్నారు.

జిల్లాలో పొత్తు రాజకీయాల్లో జనసేన చిత్తయిపోయింది. టీడీపీ జిల్లా అధ్యక్షుడి పోకడలు ఆ పార్టీ శ్రేణుల్లో వర్గ రాజకీయాలకు ఆజ్యం పోశాయి. పొత్తు ప్రకటన నుంచి సమన్వయ సమావేశాలు, సీట్ల కేటాయింపులు, ఎన్నికల ప్రచారం వరకు టీడీపీ నేతలు తమను చిన్న చూపు చూస్తున్నారని జనసేనలు మండిపడుతున్నారు. జనసేన అంతర్గత వ్యవహారాల్లో దామచర్ల తలదూర్చి పార్టీ విచ్ఛిన్నం చేసే చర్యలు చేపడుతున్నారని అంటున్నారు. టీడీపీ ఆఫీసులో తమ పార్టీ నేతలతో సమావేశం పెట్టడం ఏమిటని రగిలిపోతున్నారు.

- జిల్లాలో పొత్తుల పేరుతో జనసేన చిత్తు
- టీడీపీ ఆఫీసులో జనసేన కార్యకర్తలతో సమావేశం
- కీలక నేతలు రియాజ్, అరుణ డుమ్మా
- టీడీపీ జనసేనల మధ్య పెరుగుతున్న గ్యాప్

గ్లాసులో దామచర్ల తుఫాన్



సాక్షి ప్రతినిధి, ఒంగోలు:

జిల్లాలో టీడీపీ, జనసేన పార్టీ నేతల మధ్య ఆది నుంచి వివాదాలు నడుస్తూనే ఉన్నాయి. రెండు పార్టీలు ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని నిర్ణయించిన తర్వాత జిల్లాలో నిర్వహించిన పలు సమన్వయ సమావేశాలు వివాదాస్పదంగా మారాయి. జిల్లాలో టీడీపీలో కీలకంగా ఉన్న మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ వ్యవహార శైలిపై జనసేన నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తొలి సమావేశానికి దామచర్ల దాదాపు మూడు గంటల ఆలస్యంగా రావడమే కాకుండా తమ వారిని కనీసం పట్టించుకోలేదని మండిపడుతున్నారు. ఇక రెండో సమావేశంలో అయితే కూర్చునేందుకు సీట్లు కూడా లేకుండా చేశారని వాపోతున్నారు. తాజాగా గురువారం టీడీపీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. అనేక సందర్భాల్లో తమ పార్టీ నేతలను అవమానించిన నేపథ్యంలో ఈ సమావేశానికి గ్లాస్ పార్టీకి చెందిన కీలక నేతలు, వారి అనుచర వర్గం డుమ్మా కొట్టింది. దామచర్ల తమ పార్టీ అంతర్గత వ్యవహారాల్లో తలదూర్చడమే కాకుండా టీడీపీ కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జనసేన నేతలకు మింగుడు పడడంలేదు. ఇదిలా ఉంటే జనసేన సమావేశం టీడీపీ కార్యాలయంలో నిర్వహించడం ఏమిటో అర్థం కావడం లేదని టీడీపీ నేతలు గుసగుసలాడుతున్నారు. రెండు పార్టీల్లోనూ ఈ అంశం హాట్‌టాపిక్‌గా మారింది.

వర్గ రాజకీయాలకు ఆజ్యం

దామచర్ల తమ పార్టీలో రెండు వర్గాలను పెంచిపోషించాడని జనసేన శ్రేణులు ఆరోపిస్తున్నాయి. తమ పార్టీ అంతర్గత వ్యవహారాల్లో తలదూర్చడమేమిటని నిలదీస్తున్నాయి. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్‌ను ప్రోత్సహిస్తూ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అరుణను చిన్న చూపు చూశారని, ఇటీవల ఆమెపై జరిగిన దాడిపై పలు కథనాలు ప్రచారంలో ఉన్నాయి.

సీట్ల కేటాయింపులో మొండిచేయి

ఇక సీట్ల విషయంలో కూడా అన్యాయమే జరిగిందని ఆ పార్టీ శ్రేణులు మండిపడుతున్నాయి. ఉమ్మడి జిల్లాల నుంచి రెండు లేదా మూడు సీట్లను జనసేన నేతలు ఆశించారు. అయితే చివరకు ఒక్క సీటూ ఇవ్వకపోవడంపై కూడా గ్లాసు కేడర్ గుర్రుగా ఉన్నారు. ఐదేళ్లుగా పార్టీ అభ్యున్నతికి కష్టపడిన తమను మిత్రపక్షం నేతలు పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతున్నారు. అయితే పార్టీలో ముఖ్య నేతలను తనకు అనుకూలంగా పెట్టుకుని మీ అందరికీ న్యాయం చేస్తానని దామచర్ల హామీ ఇచ్చినట్టు తెలిసింది.

దీంతో పార్టీ శ్రేణులు మాత్రం రగిలిపోతున్నారు. అయితే ఎన్నికల వేడి మొదలైన తర్వాత కూడా వారిని అసలు పట్టించుకోకపోవడంతో కీలక నేతలు టీడీపీకి దూరంగా ఉంటూ వస్తున్నారు. అందులో భాగంగానే గురువారం సమావేశానికి షేక్ రియాజ్, అరుణ వర్గాలు డుమ్మా కొట్టాయని సమాచారం. మొత్తం మీద టీడీపీ అధ్యక్షుడు దామచర్ల గ్లాసులో తుఫాన్ సృష్టించి ఆ పార్టీ పతనానికి బీజాలు వేసినట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

మా కార్యకర్తలతో సమావేశమా...

అంతేకాకుండా జనసేన కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడాన్ని రియాజ్ అభ్యంతరం చెప్పినట్లు సమాచారం. జనసేన కార్యకర్తలతో సమావేశాన్ని జనసేన కార్యాలయంలో నిర్వహిస్తేనే బాగుంటుందని ఆయన చెప్పినా దామచర్ల లెక్కచేయకపోవడంతో రియాజ్ తీవ్ర మనస్తాపానికి గురైనట్లు తెలుస్తోంది. దీని వల్ల ప్రజలకు తప్పుడు సంకేతాలు పోతాయని, జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయాన్ని ఉంచుకొని సొంతంగా కార్యకర్తలతో సమావేశాన్ని కూడా నిర్వహించుకోలేని దీనస్థితిలో ఉన్నట్లు ప్రజలు చెప్పుకుంటారని చెప్పినా వినకుండా కావాలనే టీడీపీ కార్యాలయంలో జనసేన కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు సమాచారం. దీంతో రియాజ్ వర్గం ఈ సమావేశాన్ని బహిష్కరించినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కు ఫిర్యాదు చేసినట్లు విశ్వసనీయ సమాచారం.

దామచర్ల తీరుతో మనస్తాపం...

ఇచ్చిన మాటను నిలుపుకోవడం అలవాటు లేని దామచర్ల జనార్దన్ సహజంగానే రియాజ్ కు ఇచ్చిన మాటను కూడా మరిచిపోయారు. ఎన్నికల ప్రచారానికి రియాజ్‌ను, అతడి వర్గాన్ని వాడుకుంటున్నారు. జనసేన ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తల గురించి ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. టీడీపీ కార్యాలయానికి వెళితే అక్కడ ఎవ్వరూ లెక్క చేయడం లేదు. ఇప్పుడే ఇలా ఉంటే ఎన్నికల తరువాత పరిస్థితి ఏంటన్న ఆలోచనలో పడ్డారు జనసేనలు. దీంతో ఆ పార్టీ నేతలు కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. మూడు రోజుల కిందట నగరంలోని ఒక హోటల్లో దామచర్ల..రియాజ్‌తో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు సమాచారం. ప్రస్తుతం మీరందరూ సహకరించండి ఎన్నికల తరువాత న్యాయం చేస్తానని జనార్దన్ చెప్పినట్లు తెలిసింది. ఈ విషయం ఎటూ తేలకపోవడంతో రియాజ్ జనసేన సమావేశానికి గైర్హాజరైనట్లు తెలుస్తోంది.

బిలాల్‌నగర్‌లో టీడీపీకి భారీ షాక్

- 35 ఏళ్ల నుంచి టీడీపీలో ఉన్నవారు సైతం పార్టీకి రాజీనామా
- బాలినేని సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన మూసా, అతని మిత్రబృందం
- అండగా ఉండే బాలినేనితోనే తమ ప్రయాణం అంటూ స్పష్టం
- నమ్మకస్తులకే పెద్ద పీట అంటూ స్పష్టం చేసిన బాలినేని



ముస్లింలకు పార్టీ కండువా వేసి వైఎస్సార్ సీపీలోకి స్వాగతిస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, బాలినేని ప్రణీత్‌రెడ్డి

ఒంగోలు: స్థానిక బిలాల్‌నగర్‌లో టీడీపీకి ముస్లింలు భారీ షాక్ ఇచ్చారు. 35 సంవత్సరాలుగా టీడీపీకి అంకిత భావంతో పనిచేస్తున్న కొత్తపట్నం ఆర్‌ఎంపీ వైద్యుడు హకీం, మూసా, అతని మిత్రబృందంతో కలిసి వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా మూసా మాట్లాడుతూ బాలినేని అంటేనే ఒక భరోసా అన్నారు. తాము తెలుగుదేశం పార్టీలో ఉన్నా బాలినేని ఎన్నడూ మాపై ఎటువంటి ఒత్తిడి తీసుకురాలేదన్నారు. ప్రస్తుతం రాజకీయాల్లో జరుగుతున్న తీవ్ర పరిణామాలు తమను ఆవేదనకు గురిచేశాయన్నారు. ఈ నేపథ్యంలోనే టీడీపీలో ఇమడలేక కార్యకర్తలు, మిత్రబృందంతో చర్చించామని వారంతా వాసన్న గెలుపునకు కృషిచేద్దామని చెప్పారన్నారు. రాష్ట్రంలో కూడా పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను ముస్లింలు అందుకోగలిగారంటే అది జగనన్న, వైఎస్సార్ సారథ్యంలోనే సాధ్యమైందన్నారు. ఈ నేపథ్యంలోనే తాము వైఎస్సార్‌సీపీలోకి వచ్చినట్లు పేర్కొన్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కల్పించిన రిజర్వేషన్లతో రాష్ట్రంలో ఎన్నో ముస్లిం కుటుంబాలు ఆర్థిక ఒడిదుడుకులను తట్టుకుని నేడు ఉన్నత స్థానానికి చేరుకున్నాయన్నారు. ఏ కుటుంబం కూడా ఆర్థికభారం కారణంగా వెనుకబాటుతనానికి గురికాకూడదనేదే నేడు సీఎం వైఎస్ జగన్ ఆలోచన అన్నారు. అందులో భాగంగానే ఆయన అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజలకు ఉపాధి అవకాశాలు పెంచుతున్నారన్నారు. దామచర్ల జనార్దన్ వాడుతున్న పదజాలం దారుణంగా ఉంటోందన్నారు. సైకో అంటూ నా కుమారుడిపై ఇష్టం వచ్చినట్లుగా నోరు పారేసుకోవడం, అక్కడ చినబాబు మాదిరి ఇక్కడ ఈయన కూడా ఒక ఎర్రపుస్తకం సిద్ధం చేస్తున్నానంటూ అధికారులను, నాయకులను బెదిరించడం ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. వారి ప్రభుత్వం వచ్చేది లేదని, అది కేవలం వారి భ్రమే అన్నారు. ''ఇటీవల ఒకాయన టీడీపీలోకి వెళుతూ ప్రస్తుతం జనార్దన్ వద్ద ఉందాం... వాసన్న గెలిచిన తరువాత ఆయన వద్దకు వెళ్లినా ఆయన ఏమనడు'' అంటూ వ్యాఖ్యలు చేసినట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. తాను కూడా ఇన్నాళ్ల మాదిరిగా అటువంటి వారిని దగ్గరకు రానిచ్చే ప్రశ్నేలేదన్నారు. నమ్మకస్తులు ఎవరో గుర్తించి వారి ఎదుగుదలకు తప్పకుండా అండగా ఉంటానన్నారు. భవనానికి పునాది ఎలానో పార్టీకి కార్యకర్తలు అలాంటివారని, తప్పకుండా కార్యకర్తల ఎదుగుదలకు తాను నిత్యం కృషిచేస్తానని పేర్కొన్నారు. సమావేశంలో మూసాతోపాటు డాక్టర్ హకీం, షేక్ శిలార్, కె.రాము, పటాన్ ఫిరోజ్‌ఖాన్, గోరే, డాక్టర్ బాషా (రఫీ), యాసిన్, సికిందర్, అబ్దుల్ ఖయ్యూం, షేక్ ఇలియాజ్, సీహెచ్ సంజీవరావు, ఎండి మసూద్, షేక్ మొయిన్, సయ్యద్ బాజీబాబు తదితరులు వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో 3వ డివిజన్ కార్పొరేటర్ గందు ధనలక్ష్మి మధు, 2వ డివిజన్ వైఎస్సార్ సీపీ నాయకులు గాంధీ, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు రావూఫ్, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు కటారి శంకర్, డివిజన్ అధ్యక్షుడు జాఫర్, ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా, నగర అధ్యక్షులు సయ్యద్‌జలీల్, షేక్ మున్నా, అధికారప్రతినిధి డాక్టర్ షాకీర్, మహిళా విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నక్కల లీలాకుమారి, సుబ్బులు, శ్రీదేవి, వైఎస్సార్ సీపీ క్లస్టర్ ఇన్‌చార్జి బొమ్మినేని మురళి, జిల్లా అధికార ప్రతినిధి కావాటి రవికుమార్ పాల్గొన్నారు.

గ్రామ గ్రామాన జగనన్న నినాదమే వినిపిద్దాం



కార్యకర్తలతో మాట్లాడుతున్న మేరుగు నాగార్జున

- కార్యకర్తల పరిచయ కార్యక్రమంలో మంత్రి మేరుగు

నాగులుప్పలపాడు: పేద ప్రజల ఆశాజ్యోతి గా పాలన సాగిస్తున్న జగనన్న నినాదాన్ని గ్రామ గ్రామానా వినిపించి భవిష్యత్ అంతా జగన్ దే అని నిరూపించేలా కృషి చేయడంలో మీ వెంటే నేనుంటానని సంతనూతలపాడు నియోజకవర్గ అభ్యర్థి మేరుగు నాగార్జున అన్నారు. శుక్రవారం మండలంలోని అగ్రహారం, చీర్వానుప్పలపాడు గ్రామాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తల పరిచయ కార్యక్రమంలో మేరుగు నాగార్జున మాట్లాడుతూ సంతనూతలపాడు నియోజకవర్గ ప్రజలకు అండదండగా ఉండటానికి జగనన్న తనను పంపించారన్నారు. ఆయన బాటలోనే నడిచే తాను ఇచ్చిన మాట ప్రకారం ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా పనిచేసి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేయడానికి అందరం కృషి చేయాలని కార్యకర్తలను కోరారు. కార్యక్రమంలో మాదిగ కార్పొరేషన్ స్టేట్ చైర్మన్ కొమ్మూరి కనకారావు, పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలమలపు కృష్ణారెడ్డి, లిడ్ క్యాప్ స్టేట్ డైరెక్టర్ కంచర్ల సుధాకర్, మండల కన్వీనర్ పోలవరపు శ్రీమన్నారాయణ, ఎంపీటీసీ పొద పవన్, ఓబుల్ రెడ్డి, పులిచర్ల పరంధామిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ మారెళ్ల బంగారు బాబు, శాలివాహన, హౌసింగ్ కార్పొరేషన్ స్టేట్ చైర్మన్లు పెరాల చెన్న కేశవులు, కొలకలూరి విజయ్ కుమార్, రమణారెడ్డి, వజ్రంబాబు, కుమ్మారి సుధాకర్, హనుమంతరావు, ఆనంద్, కందుల దానియేలు, పాలినేని కోటేశ్వరరావు, మాదాసు రాంబాబు, కోయి హనుమయ్య తదితరులు ఉన్నారు.

రాష్ట్రంపై కన్నేసిన రాబందులు



వైఎస్సార్ సీపీలో చేరిన వారితో నియోజకవర్గ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్, పరిశీలకుడు వెన్నా హనుమారెడ్డి

- ఓటు బలంతో వాటిని తరిమేద్దాం
- జగనన్నది సంక్షేమ పాలన
- టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన 500 కుటుంబాలు
- వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానించిన నియోజకవర్గ అభ్యర్థి తాటిపత్రి చంద్రశేఖర్

యర్రగొండపాలెం: రాష్ట్రంపై కొన్ని రాబందులు కన్నేశాయని, వాటిని ఓటు బలంతో తరిమేద్దామని నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 500 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరాయి. వారికి పార్టీ కండువాలు కప్పి ఆయన ఆహ్వానించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ అధికారం కోసం టీడీపీ, జనసేన, బీజేపీకి చెందిన రాబందులు సంక్షేమ పాలనను తన్నుకొని పోవటానికి కాచుకొని ఉన్నాయని అన్నారు. ఐదేళ్లుగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ పాలన అందించారని, కుల, మత, పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలను పేదలకు చేరవేశారన్నారు. అటువంటి పాలనను ఎదుర్కోవటానికి ప్రతిపక్షాలు ఒక్కటయ్యాయని విమర్శించారు. ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబు విస్మరించారన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని మరో సారి సీఎంగా చేసుకుందామని పిలుపునిచ్చారు. నియోజకవర్గ పరిశీలకుడు వెన్నా హనుమారెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ యర్రగొండపాలెం అసెంబ్లీ అభ్యర్థిగా తాటిపర్తి చంద్రశేఖర్, ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డి పోటీ చేస్తున్నారని, వారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు సింగా ప్రసాద్‌తో పాటు టీడీపీ సానుభూతి పరులు ఉప్పలపాటి తిమోతి, బెజవాడ బాబు, సింగా రాజేష్, అమ్మనబోలు వెంకటేశ్వర్లు, ఉప్పుతోళ్ల శ్రీను, సింగా శాంసన్, అందుగుల ఈగయ్య, ఇర్మియా, ఇజ్రాయిల్, ముండ్లా రమేష్, పెద్ద సిమోని, పుల్లలచెరువు మండలంలోని కవలకుంట్ల గ్రామానికి చెందిన సంగ వీరారెడ్డి, మేకల వెంకటేశ్వర్లు, మిరియంపల్లి కోటేశ్వరరావు, సంగ కృష్ణారెడ్డి, వీరదాసు మధు, కలివెల వెంకటయ్య, కలివెల ఏసోబు, జెనిగా వెంకటేశ్వర్లు, పెద్దారవీడు, యర్రగొండపాలెం మండలాలకు చెందిన టీడీపీ సానుభూతి పరులకు వైఎస్సార్ సీపీ కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయ భాస్కర్, పార్టీ మండల అధ్యక్షులు కె.ఓబులరెడ్డి, ఎస్.పోలిరెడ్డి, మాజీ ఎంపీపీలు అమిరెడ్డి రామిరెడ్డి, మార్తాల సుబ్బారెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు, నాయకులు పెద్దకాపు వెంకటరెడ్డి, వై.వెంకటేశ్వరరెడ్డి, ఆవుల కోటిరెడ్డి, జానకి రఘు, చెనగ శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రశాంతంగా పరీక్షలు

ఒంగోలు: పదో తరగతి రెగ్యులర్, ఓపెన్ స్కూల్ పది, ఇంటర్ పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా నిర్వహించినట్లు డీఈవో డి.సుభద్ర శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెగ్యులర్ పది పరీక్షలకు సంబంధించి 29,287 మందికిగాను 28,987 మంది హాజరయ్యారని, ప్రైవేటు విద్యార్థులు 870 మందికిగాను 292 మంది మాత్రమే హాజరయ్యారన్నారు. రెగ్యులర్, ప్రైవేటు విద్యార్థుల్లో 878 మంది గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. పరిశీలకులు మొత్తం 7 సెంటర్లను, డీఈవో 5, ఫ్లయింగ్ స్క్వాడ్ 93, అయిదు పోలీసుస్టేషన్లలో ప్రశ్నపత్రాల భద్రతను స్క్వాడ్ బృందాలు తనిఖీ చేశాయి. ఏపీ ఓపెన్ స్కూల్ పరీక్షలు కూడా ప్రశాంతంగానే నిర్వహించినట్లు డీఈవో డి.సుభద్ర పేర్కొన్నారు. పదో తరగతి గణితం పరీక్షకు 1508 మందికిగాను 1328 మంది హాజరయ్యారని, 180 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. ఇంటర్మీడియెట్ పరీక్షకు సంబంధించి 2580 మంది విద్యార్థులకుగాను 2379 మంది హాజరయ్యారని, 201 మంది గైర్హాజరయ్యారు. హిస్టరీ సబ్జక్టుకు సంబంధించి 312 మందికిగాను 280 మంది హాజరుకాగా 32 మంది గైర్హాజరయ్యారు. అకౌంటెన్సీ పరీక్షకు ముగ్గురికిగాను ఇద్దరు మాత్రమే హాజరైనట్లు డీఈవో వివరించారు.

జగనన్నతోనే పేద ప్రజల సంక్షేమం !

- పురపాలక, పట్టణాభివృద్ధి శాఖమంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్
- వెంకుపాలెంలో 'పల్లె పల్లెకు సురేష్ అన్న సిద్ధం'
- అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన గ్రామ ప్రజలు



వెంకుపాలెంలో ప్రచారం చేస్తున్న మంత్రి సురేష్

పొన్నలూరు: రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యపడుతుందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖమంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. మండలంలోని వెంకుపాలెంలో గురువారం 'పల్లె పల్లెకు సురేష్ అన్న సిద్ధం' కార్యక్రమం నిర్వహించి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లీ రాజన్న రాజ్యం రావాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకి ఓటు వేయాలన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తన ఐదేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి రాష్ట్ర ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పాలన కొనసాగించారన్నారు. ఇచ్చిన వాగ్దానం ప్రకారం అన్ని పథకాలను అమలు చేసి ప్రజల జీవన పరిస్థితులను పెంపొందించారన్నారు. ఐదేళ్ల చంద్రబాబు పాలనలో అవినీతి, అక్రమాలు తప్ప సామాన్య ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందలేదన్నారు. చేయనిది చేసినట్లుగా నిత్యం అనుకూల మీడియాలో ప్రచారం చేయించుకోవడం తప్పా ఒక్క పథకం కూడా పేద ప్రజలకు అందలేదన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల పేరుతో టీడీపీ నాయకులు ప్రజా ధనాన్ని దోచుకొని తమ జేబులు నింపుకున్నారన్నారు. గత ఎన్నికల సమయంలో చంద్రబాబు వందల కొద్దీ హామీలు గుప్పించి వాటిని సక్రమంగా అమలు చేసిన పాపాన పోలేదన్నారు. మళ్లీ ఎన్నికలు రావడంతో జగనన్న ప్రకటించిన నవరత్నాలను కాపీ కొడుతూ వాటినే తమ హామీలుగా చెబుతున్నారన్నారు. ఎన్నికల ముందు ఒకలా, ముగిసిన తరువాత మరోలా ప్రవర్తించే ఏకైక వ్యక్తి చంద్రబాబు అన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి..అభివృద్ధి చేస్తా

కొండపి నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించిన రెండు నెలల్లోనే నియోజకవర్గంలో రూ.4 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టామని మంత్రి సురేష్ అన్నారు. జగనన్న ఆశీస్సులతో మీలో ఒకడిగా కొండపి నియోజకవర్గానికి వచ్చానని, ప్రజలు ఆశీర్వదించి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే అందరికీ అందుబాటులో ఉండి ప్రతి గ్రామాన్ని ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేస్తానని మంత్రి సురేష్ అన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన స్వామి కొండపి నియోజకవర్గ అభివృద్ధికి ఏమాత్రం కూడా పనిచేయలేదని, ఐదేళ్ల టీడీపీ పాలనలో కొండపి నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, మండల కన్వీనర్ పల్లపోలు బాల కోటిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షులు మన్నెం రవణయ్య, వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ ముళ్ళమూరి వెంకటేశ్వర్లు, యంప్రాల మాధవ, ముళ్ళమూరి ప్రసాద్, బద్దెల మోహన్, మాదాల శ్రీను, ముసలి వెంకటరమణ, తానికొండ నరసింహా రావు, మార్తాటి ప్రసాద్, నూతలపాటి మాధవ పాల్గొన్నారు.

నగరంలో విచ్చలవిడిగా దామచర్ల ఫ్లెక్సీలు

ఒంగోలు సబర్బన్: ఒంగోలు నగరంలో టీడీపీ ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జ్, రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్దన్ ఫ్లెక్సీలు విచ్చలవిడిగా ఏర్పాటు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం.



అన్నవరప్పాడులో వెలిసిన దామచర్ల జనార్దన్ ఫ్లెక్సీ

క్లుప్తంగా

అగ్నిప్రమాదంలో రూ.3 లక్షల ఆస్తినష్టం



మంటలను అదుపుచేస్తున్న ఫైర్ సిబ్బంది

మార్కాపురం: పట్టణంలోని కంభం రోడ్డులో శ్రీనివాస థియేటర్ సమీపంలో ఉన్న పాత ప్లాస్టిక్ నిల్వ కేంద్రంలో శుక్రవారం ఉదయం 5 గంటల సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. ఫ్యాక్టరీలోని పాత ప్లాస్టిక్ సామాన్లు, గోనె సంచులు తగలబడి సుమారు 3 లక్షల రూపాయల ఆస్తినష్టం సంభవించిందని మార్కాపురం ఫైర్ ఆఫీసర్ ఆర్.రామకృష్ణ తెలిపారు. సమాచారం అందుకున్న తమతో పాటు కంభం ఫైర్ స్టేషన్ సిబ్బంది కూడా సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసినట్లు తెలిపారు. రెండు ఫైరింజన్లతో మంటలను ఆర్పడం ద్వారా చుట్టుపక్కల ప్రాంతాలకు వ్యాపించకుండా నివారించగలిగినట్లు చెప్పారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు టిప్పర్లు సీజ్



అధికారులు సీజ్ చేసిన ఇసుక టిప్పర్లు

జరుగుమల్లి: మండల పరిధిలోని పాలేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు టిప్పర్లను శుక్రవారం మైనింగ్ అధికారులు సీజ్ చేశారు. మైనింగ్ ఏడీ ఎం.ఈరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని చతుకుపాడు వెంట ఉన్న పాలేరు వాగు నుంచి రెండు టిప్పర్లు అక్రమంగా ఇసుక తరలిస్తుండగా, శుక్రవారం తెల్లవారుజామున మైనింగ్ అధికారులు దాడి చేసి పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. తదుపరి చర్యల నిమిత్తం కొండపి పోలీసుస్టేషన్‌లో వాటిని అప్పగించారు. పాలేరు వాగు నుంచి ఇసుక తరలింపునకు ఎలాంటి అనుమతులు లేవని మైనింగ్ ఏడీ స్పష్టం చేశారు. జరుగుమల్లి, రామచంద్రాపురం. పైడిపాడు, చతుకుపాడు, కామేపల్లి నుంచి ఇసుక తరలించరాదని ఆయన హెచ్చరించారు. దాడిలో ఆర్ఐ మురళీకృష్ణ, తిరుపతిరావు పాల్గొన్నారు.

బ్రహ్మాండ నాయకునికి బ్రహ్మోత్సవం

- నేటి నుంచి వెలుగొండ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు
- అంకురార్పణతో ప్రారంభం
- 24వ తేదీ రాత్రికి శ్రీవారి కల్యాణం

కొనకనమిట్ల: జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన వెలుగొండ వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. కొనకనమిట్ల మండలంలోని వెలుగొండ క్షేత్రం ముస్తాబైంది. సాక్షాత్తూ శ్రీవారు ఇక్కడ క్షేత్రపాలకునిగా కొలువుదీరారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. శ్రీ లక్ష్మీఅలివేలుమంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఫాల్గున శుద్ధ త్రయోదశి మొదలు బహుళ ఏకాదశి వరకు బ్రహ్మాండ నాయకునికి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలు నేడు శనివారం అంకురార్పణతో మొదలై ఏప్రిల్ 4న జరిగే పూర్ణాహుతి, చక్రతీర్థం, వసంతోత్సవంతో ముగుస్తాయి. జిల్లా నలుమూలల నుంచే కాకుండా గుంటూరు, కృష్ణా, కర్నూలు, నెల్లూరు, కడప జిల్లాల నుంచి భక్తులు వేల సంఖ్యలో బ్రహ్మోత్సవాలకు తరలివచ్చి శ్రీవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు.

బ్రహ్మోత్సవాలు జరిగేది ఇలా...

23వ తేదీ అంకురార్పణ, 24న ధ్వజారోహణ, రాత్రికి శ్రీవారి కల్యాణం, 25న చంద్రవాహనం, 26న వ్యాళీ వాహనం, 27న సింహవాహనం, 28న హంస వాహనం, 29న శేషవాహనం, 30న హనుమంత వాహనం, 31న గరుడోత్సవం, ఏప్రిల్ 1న గజోత్సవం, తిరునాళ్ల, 2న రథోత్సవం, 3న దీపోత్సవం, అశ్వవాహనం, 4న పూర్ణాహుతి వసంతోత్సవం, చక్రస్నానంతో ఉత్సవాలు ముగుస్తాయి.

దేవస్థానానికి వెళ్లే రూటు...

పొదిలి నుంచి మార్కాపురం వెళ్లే దారిలో నాగిరెడ్డిపల్లి స్టేజీ నుంచి నాలుగు కిలోమీటర్లు దక్షిణం వైపుగా ప్రయాణిస్తే వెలుగొండ పుణ్యక్షేత్రం వస్తుంది. అలాగే, పొదిలి–గిద్దలూరు రహదారిలో గొట్లగట్టు నుంచి 12 కిలోమీటర్ల దూరంలో వెలుగొండ చేరుకోవచ్చు. బ్రహ్మోత్సవాల సందర్భంగా పొదిలి, మార్కాపురం, కనిగిరి డిపోల నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తారు.

ఏర్పాట్లు పూర్తి...

శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు దేవస్థాన ఈఓ చెన్నకేశవరెడ్డి, చైర్మన్ సాని కొమ్ము తిరుపతిరెడ్డి తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని తగిన సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేసే వారు కమిటీ వారికి సహకరించాలన్నారు. ఆయా వర్గాలకు సంబంధించి సత్రాలలో అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.



శ్రీవారి మూలవిరాట్



అలంకరణలో ఉత్సవ మూర్తులు

30, 31, ఏప్రిల్ 1న రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలు...

బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 30, 31, ఏప్రిల్ 1వ తేదీల్లో రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలు నిర్వహిస్తారు. ఏప్రిల్ 1న జరిగే తిరునాళ్లలో విద్యుత్ ప్రభలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు. అన్ని కుల సంఘాలకు సంబంధించి భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారు.



కొండపైన అమ్మవారి ఆలయం



బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన వెలుగొండ దేవాలయం

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అర్హుల చెంతకు పథకాలు

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

బేస్తవారిపేట: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి మేలు చేసిందని, ధైర్యంగా ఓటు అడిగే హక్కు మనకుందని వైఎస్సార్ సీపీ గిద్దలూరు నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కోనపల్లె, గలిజేరుగుళ్ల, పీపీ పురం, బసినేపల్లె, ఖాజీపురం, పిటికాయగుళ్ల, సలకలవీడు, పెద్ద ఓబినేనిపల్లె పంచాయతీల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. కోనపల్లెలో శ్రీలక్ష్మీ తిరుమలనాథస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామాల్లో మన ప్రభుత్వం చేసిన మంచిని ప్రతి ఓటర్‌కు గుర్తు చేయాలని కోరారు. కార్యకర్తలు, నాయకుల మధ్య చిన్న చిన్న మనస్పర్థలు ఉంటే సర్దుకుని కలుపుకుని పోవాలని సూచించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను నూరు శాతం పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. సీఎం జగనన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. మీ పంచాయతీల్లో మీరిచ్చే హామీలకు తాను బాధ్యత తీసుకుంటానని చెప్పారు. ప్రభుత్వం కుల మతాలకు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిందని పేర్కొన్నారు. గ్రామాల్లో ఆర్‌బీకేలు ఏర్పాటు, ఉచిత విద్యుత్, ఇన్‌పుట్ సబ్సిడీ, ఉచిత పంటల బీమాతో ప్రభుత్వం రైతులకు అండగా నిలిచిందన్నారు. ప్రభుత్వ బడులను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయించి ఎమ్మెల్యేగా కేపీ నాగార్జునరెడ్డి, పార్లమెంట్ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కేపీ కోరారు. ఎమ్మెల్యే కేపీని శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, జెడ్పీటీసీ బీవీ రాజయ్య, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కొండా రఘునాథరెడ్డి, జేసీఎస్ మండల కో ఆర్డినేటర్ టీవీఎస్‌పీ శర్మ, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి పి.ఈశ్వరరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు డి. ఖాజామీయా, గుంటి చిరంజీవి, సర్పంచ్‌లు యనమల శ్రీనివాసులు, వినుకొండ బుజ్జిబాబు, మేకల రాజేశ్వరి, ఆదిలక్ష్మమ్మ, నర్రా వెంకట రమణారెడ్డి, జిల్లెల్ల మహాలక్ష్మమ్మ, ఎంపీటీసీ సభ్యులు మల్లెల చంద్రశేఖరరెడ్డి, పి.నారాయణ, డి.నాగమణి, కుంపటి సురేష్, ఎస్.వెంకట లక్ష్మీ, వెన్నా వెంకట లక్ష్మమ్మ, చింతా రాణెమ్మ, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు తాతపూడి ఐజయ్య, మాజీ సైనికుల సంక్షేమ సంఘ అధ్యక్షుడు బొల్లా బాలిరెడ్డి, వికలాంగుల సంక్షేమ సంఘ నియోజకవర్గ కన్వీనర్ పోలూరి వెంకటస్వామి పాల్గొన్నారు.



నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

నీటిని పొదుపుగా వినియోగించాలి

- జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్యాంబాబు



మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్యాంబాబు

ఒంగోలు: నీటి వనరులను సాధ్యమైనంత పొదుపుగా వాడటం ద్వారా భవిష్యత్తు తరాలకు కొరత లేకుండా అందించగలమని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యాంబాబు సూచించారు. శుక్రవారం ఒంగోలు నగర శివారు ప్రాంతమైన తుఫాన్‌నగర్‌లో ప్రపంచ జలవనరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతిఒక్కరూ పర్యావరణం, జీవ వైవిధ్యంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రకృతి మనకు ప్రసాదించిన నీటి వనరుల వాడకంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు నీటి వనరుల పరిమిత వినియోగానికి చట్టాలు ఉన్నాయని, వాటి గురించి జిల్లా న్యాయసేవాధికార సంస్థ, మండల న్యాయ సేవా కమిటీలు విస్తృతంగా అవగాహన కలిగేలా చేస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పలు ఎన్‌జీవో సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బావిలో పడి శిద్దా సోదరుడు మృతి

చీమకుర్తి: చీమకుర్తికి చెందిన శిద్దా వెంకట కృష్ణారావు (74) ప్రమాదవశాత్తూ రామతీర్థం శివాలయం బావిలో పడి మృతి చెందాడు. రామతీర్థంలోని ఆలయ ప్రాంగణంలో ఉన్న సమయంలో ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న బావిలో పడి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆ మేరకు చీమకుర్తి సీఐ దుర్గాప్రసాద్ కేసు నమోదు చేశారు. మృతిచెందిన శిద్దా వెంకట కృష్ణారావు స్వయానా మాజీ మంత్రి శిద్దా రాఘవరావుకు సోదరుడు. విషయం తెలుసుకున్న శిద్దా కుటుంబ సభ్యులు వెంకట కృష్ణారావుకు నివాళులర్పించారు.



శిద్దా వెంకట కృష్ణారావు మృతదేహం

ప్రజా సేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి..



ప్రచారం నిర్వహిస్తున్న అన్నా రాంబాబు, పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

- ప్రజల ఆశీస్సులతో రెండోసారి జగనన్న ప్రభుత్వం ఏర్పడటం ఖాయం
- ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు

మార్కాపురం టౌన్: ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చానని, నియోజకవర్గంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని గిద్దలూరు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ మార్కాపురం అసెంబ్లీ అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని 27వ వార్డులో పర్యటించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులతో రాష్ట్రంలో రెండోసారి జగనన్న ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని, సంక్షేమ పథకాలు ఏర్పాటుచేసి విజయవంతంగా అమలుచేసిన ఘనత జగనన్నకే దక్కుతుందని అన్నారు. ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికీ వెళ్లి అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రభుత్వం చేసిన మంచి పథకాలను వివరించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తనకు, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డికి ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే రాంబాబును పూలమాలలతో ఘనంగా సత్కరించగా, వార్డులోని మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ 1, 2 షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, చెన్నకేశవస్వామి ఆలయ చైర్మన్ పీ కేశవరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ జీ శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు బుశ్శెటి నాగేశ్వరరావు, డీ ప్రసాద్, డాక్టర్ చప్పల్లి కనకదుర్గ, కరిముల్లా, ఎం.శ్రీనివాసులు, రామలక్ష్మమ్మ, అరుణ, భాను, ఏఎంసీ వైస్ చైర్మన్ మురళి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు బాలసుబ్బారావు, కేవీ రెడ్డి, కరీంబాషా, సుంకయ్య, మౌలాలీ, రోజ్‌లిడియా, ఏఎంసీ డైరెక్టర్ డాక్టర్ మక్బుల్ బాషా, మారంరెడ్డి కిట్టు, యూత్ అధ్యక్షుడు బి. బాలకృష్ణారెడ్డి, బుశ్శెట్టి నారాయణ, సొసైటీ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, శ్రీనివాసులు, దుర్గ, రజనీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమ రాజ్యం

- ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలి
- వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణయాదవ్

సీఎస్‌పురం (పామూరు): రాష్ట్రంలో 58 నెలల వైఎస్సార్ సీపీ పాలనలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి, ఇంటింటికీ అందించిన సంక్షేమ పథకాలే వైఎస్సార్ సీపీ విజయానికి బాటగా నిలుస్తాయని ఆ పార్టీ కనిగిరి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని పెదగోగులపల్లె, వెంగనగుంట, కె.అగ్రహారం, ఆర్‌కే పల్లి, పెదరాజుపాలెం, చింతపూడు, కంభంపాడు గ్రామ పంచాయతీల్లో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దద్దాల మాట్లాడుతూ సీఎం వైఎస్.జగన్మోహన్‌రెడ్డి నవరత్నాల పథకాలతో పాటు పలు పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు నేరుగా వారి ఖాతాల్లో రూ.2.74 లక్షల కోట్లు జమచేసి పేదలు, మహిళా పక్షపాతిగా నిలిచారన్నారు. సంక్షేమ పథకాలన్నీ మహిళలకే ఇవ్వడం, నామినేటెడ్ పోస్టుల్లో సైతం మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పేదలకు ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందన్నారు. నాడు టీడీపీ హయాంలో ప్రభుత్వ పథకాలన్నీ టీడీపీ నాయకులు, జన్మభూమి కమిటీ సభ్యులే కాజేశారన్నారు. పేదలకు అండగా నిలిచిన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోమారు సీఎం చేసేందుకు వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని దద్దాల నారాయణయాదవ్ ఓటర్లను కోరి కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామాల్లో ఘనంగా స్వాగతం పలికి పలువురు సన్మానించారు. జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, గుంటక తిరుపతి రెడ్డి, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, జేసీఎస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, ముత్యాల నారాయణరెడ్డి, నారాయణస్వామి ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి, మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ బుజ్జి, యూత్ మండల అధ్యక్షుడు రమణయ్య, బసివి చంద్రశేఖర్, మిరియం వెంకటేశ్వర్లు, ఎలికపాటి నాగేంద్ర, పి.చిన ఆంజనేయులు, ఎంపీటీసీ వై.తిరుపతయ్య, చీర్లదిన్నె లక్ష్మీనారాయణ, బాలిరెడ్డి, వై.బాలిరెడ్డి, లక్ష్మీనరసయ్య, అంబాల చిన వెంకటరెడ్డి, లక్ష్మీదేవి, శేఖర్‌రెడ్డి, దుద్దుకూరి శ్రీను, కాకు నాగేశ్వరరావు, ముప్పాళ్ల వసంతరాజు, మోరం మురార్జి, మర్రి రామయ్య, పందిళ్ల నాగమణీ ఎల్లయ్య, అంబాల రామక్రిష్ణారెడ్డి, నారా రవి, నారాయణ, పలువురు నాయకులు పాల్గొన్నారు.



కె.అగ్రహారం ఎస్టీకాలనీలో దద్దాల నారాయణయాదవ్‌ను సన్మానిస్తున్న నాయకులు

ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు

- కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు విరజిల్లుతున్నాయని కనిగిరి మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని 9వ వార్డులో శుక్రవారం వైఎస్సార్ సీపీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పరిపాలన సాగిందన్నారు. నవరత్నాల పథకాల ద్వారా ప్రతి ఇంట్లో రూ.లక్ష నుంచి రూ.20 లక్షల వరకు లబ్ధి చేకూరిందని వివరించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ సరితా ప్రసాద్‌రెడ్డి, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్ రెడ్డి, ఆర్.మాణిక్యరావు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్ననే మళ్లీ సీఎం చేసుకోవాలన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో సంక్షేమ పథకాల లబ్ధిదారులంతా వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటేసి, వేయించి కనిగిరి ఎమ్మెల్యేగా దద్దాల నారాయణ యాదవ్‌ను, ఒంగోలు ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ చొప్పరపు మాధవి, నాయకులు డాక్టర్ రసూల్, లారా శ్రీను, చల్లా సాయి, రహిమాన్, పండు, నాగూర్‌వలి, కేతినేని శ్రీను, ఖండే స్వామి, నాగూర్‌బీ, భారతి, గువ్వల వెంకట్రావ్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, రైతు సంఘ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు డాక్టర్ పెరుగు మురళీకృష్ణ, తమ్మినేని సుజాత, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, సిరుప గోవర్ధన్‌రెడ్డి, పండ్ల ఖాదర్, చింతం శ్రీను, కౌన్సిలర్లు దాసరి మురళి, సయ్యద్ రిజ్వాన ఖాలక్, దేవకి సత్యవతి, దేవరాజ్, పెన్నా ఏడుకొండలు, ఎస్‌కే ఖాశింసా, జీ అబ్రహం లింకన్, జమీలా, సీహెచ్ కిషోర్, కంటు గురవయ్య, శ్రీరాం సతీష్, దేవకి రాజీవ్, రామనబోయిన శ్రీను, డీ చెంచులు, ప్యారీజాన్, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, కసిరెడ్డి రామసుబ్బారెడ్డి, మన్సూర్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, కౌన్సిలర్ మాధవి, నాయకులు

సమస్యాత్మక గ్రామాల్లో పోలీసు కవాతు

చీమకుర్తి: ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో ఓటర్లలో మనోధైర్యాన్ని పెంపొందించేందుకు బీఎస్‌ఎఫ్ దళాలు చీమకుర్తి పోలీసులతో కలిసి శుక్రవారం మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో కవాతు నిర్వహించాయి. చీమకుర్తితో పాటు పల్లామల్లి, గాడిపర్తివారిపాలెం, ఇలపావులూరు, చంద్రపాడు, నేకునంబాద్ గ్రామాల్లో చీమకుర్తి సీఐ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసు కవాతు నిర్వహించారు. రెండు రోజుల్లో మండలంలోని మిగిలిన సమస్యాత్మక గ్రామాల్లోనూ పోలీసు కవాతు నిర్వహించనున్నట్లు తెలిపారు.



కవాతు నిర్వహిస్తున్న బీఎస్‌ఎఫ్ దళాలు, చీమకుర్తి పోలీసులు